ప్రజాశక్తి
శనివారం 6 ఏప్రిల్, 2024 5
శ్రీకాకుళం

జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థులు వీరే

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జై భారత్ నేషనల్ పార్టీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థిగా ఇప్పిలి సీత రాజును, శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా రాగోలు నాగశివ, టెక్కలి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా బైపల్లి పరమేశ్వరరావు, పలాస అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా బద్రీ సీతమ్మ యాదవ్‌లను జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు వి.వి.లక్ష్మీనారాయణ శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ జాతీయ అధ్యక్షులు లక్ష్మీనారాయణకు, ఉత్తరాంధ్ర కన్వీనర్ జయదేవ్‌కు, లీగల్ సెల్ కన్వీనర్ చౌదరి లక్ష్మణరావులకు ధన్యవాదాలు తెలిపారు.

లోలోపలకు జలం

- పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతలు
- క్రమేణా తగ్గుతున్న నీటిమట్టం నిల్వలు
- గతేడాదితో పోలిస్తే 1.74 మీటర్లు కిందికి చేరిన జలాలు
- తీవ్ర వర్షాభావ పరిస్థితులే కారణమని భావిస్తున్న అధికారులు
- 53 గామాల్లో బోర్ల తవ్వకాలపై నిషేధం

పలాసలో అడుగంటిన బావి

జిల్లాలో క్రమేణా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఉక్కపోత, వేసవి తాపంతో అల్లాడిపోతున్న జనానికి తాగునీటి సమస్యలూ తప్పడం లేదు. పెరుగుతున్న ఎండ వేడిమితో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. బోర్లు బావురుమంటున్నాయి. బావులు ఎండిపోతున్నాయి. రాబోవు రోజుల్లో వేసవి తాపం మరింత పెరగునున్న నేపథ్యంలో భూగర్భ జలాలు మరింత అడుగుకు చేరనుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే గతేడాది మార్చితో పోలిస్తే ఈ ఏడాది 1.78 మీటర్ల మేర నీరు అడుగుకు చేరింది. జిల్లాలో గత సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు భావిస్తున్నారు. రాబోవు రోజుల్లో మరింత ఎండ వేడిమి పెరిగే అవకాశం ఉండటంతో నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

ఎండలు ముదురుతుండటంతో ఈ ఏడాది మార్చిలో జిల్లాలో నీటిమట్టం నిల్వలు సగటున 7.96 మీటర అడుగున లభ్యమవుతున్నాయి. ఫిబ్రవరిలో జిల్లా సగటు 7.28 మీటర్లుగా ఉంది. నెల రోజుల వ్యవధిలో 0.68 మీటర్ల మేర నీరు అడుగుకు చేరింది. 2023 మార్చితో పోలిస్తే నీటి మట్టం నిల్వలు 1.74 మీటర్ల లోతుకు జలాలు చేరాయి. గతేడాది మార్చిలో 6.22 మీటర్లుగా నమోదైంది. జిల్లాలో రణస్థలం మండలం పైడిభీమవరం ప్రాంతంలో 34.92 మీటర్ల లోతుకు నీరు చేరింది. భూగర్భ జలాల స్థాయి ఆధారంగా నాలుగు కేటగిరీలుగా విభజించారు. భూగర్భ జలాలు మూడు మీటర్లలోపు లభ్యమైతే దానిని సురక్షిత స్థాయిగా పరిగణిస్తారు. మూడు నుంచి ఎనిమిది మీటర్ల మధ్యన నీటి నిల్వలు ఉంటే ఆ జోన్‌ను సాధారణ స్థాయిగా పరిగణిస్తారు. ఎనిమిది నుంచి 15 మీటర్ల మధ్య ఉన్న జోన్‌ను క్లిష్ట జోన్‌గా పరిగణిస్తారు. 15 నుంచి 20 మీటర్ల మధ్య నీరు లభ్యమైతే దానిని సంక్లిష్ట స్థాయిగా గుర్తిస్తారు. 20 మీటర్లు దాటినా నీరు లభ్యం కాకుంటే ప్రమాదకర జోన్‌గా నిర్ణయిస్తారు. మార్చి నెల ముగిసే నాటికి భూగర్భ జలశాఖ అధికారులు అందించిన వివరాలను పరిశీలిస్తే భూగర్భ జలాల పరిస్థితి ఎంతటి దారుణంగా ఉందో అర్థమమవుతుంది. జిల్లాలో 30 మండలాల పరిధిలోని పలు చోట్ల నీటి లభ్యత నమూనాలను తీశారు. వాటి ప్రకారం ప్రస్తుతం మూడు మండలాలు మాత్రమే సురక్షిత స్థాయిలో ఉన్నాయి. 19 మండలాల్లో భూగర్భ జలాలు సాధారణ స్థాయిలో ఉన్నాయి. ఆరు మండలాలు క్లిష్ట జోన్‌లో ఉండగా రెండు మండలాలు సంక్లిష్ట జోన్‌లో ఉన్నాయి.

నీటి మట్టం ఆధారంగా మండలాల పరిస్థితి ఇలా

భూగర్భ జలాలు మూడు మీటర్లలోపు లభ్యమయ్యే సురక్షిత జోన్ మండలాల్లో ఎల్ఎన పేట, హిరమండలం, సరుబుజ్జిలి మండలాలు ఉన్నాయి. సాధారణ స్థాయిలో నీటి నిల్వలు ఉన్న మండలాల్లో ఆమదాలవలస, బూర్జ, జి.సిగడాం, గార, ఇచ్ఛాపురం, జలుమూరు, కొత్తూరు, లావేరు, టెక్కలి, మెళియాపుట్టి, సారవకోట, పలాస, మందస, మెళియాపుట్టి, పొందూరు, పోలాకి, సంతబొమ్మాళి, పాతపట్నం, శ్రీకాకుళం, మండలాలు ఉన్నాయి. క్లిష్ట జోన్ పరిధిలో ఎచ్చెర్ల, కంచిలి, లావేరు, సారవకోట, సోంపేట, వజ్రపుకొత్తూరు మండలాలు ఉన్నాయి. కవిటి, రణస్థలం మండలాలు సంక్లిష్ట జోన్‌లో ఉన్నాయి.

నీటి మట్టం పడిపోవడానికి కారణలివే

గతేడాది జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో నీటి మట్టం నిల్వలు పడిపోవడానికి దారి తీసిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. నైరుతి రుతుపవనాల సమయంలో అంటే జూన్ ఒకటి నుంచి సెప్టెంబరు 30 వరకు జిల్లాలో సాధారణంగా 696.44 మి.మి వర్షం కురవాల్సి ఉండగా, 699.27 వర్షం పడింది. అంటే సాధారణం కంటే 0.41 శాతం మాత్రమే కురిసింది. ఈశాన్య రుతు పవనాల సమయంలో అంటే అక్టోబరు ఒకటి నుంచి డిసెంబరు 31 వరకు సాధారణంగా 294.33 మి.మీ వర్షం కురవాల్సి ఉండగా, 75.17 మి.మీ వర్షపాతం మాత్రమే నమోదైంది. అంటే 74.46 శాతం తక్కువ పడింది. పెరిగింది. అదేవిధంగా శీతాకాలం సీజన్‌లో అంటే జనవరి 1 నుంచి నుంచి ఫిబ్రవరి 29 వరకు సాధారణంగా 25.6 మి.మీ వర్షపాతం నమోదైంది. ఈ సీజన్‌లో ఇప్పుడు 4.5 మి.మీ వర్షం మాత్రమే కురిసింది. వర్షపాతం లోటు 82.6 శాతం ఉంది. వర్షాలు లేకపోవడం, నదుల్లో నీటి ప్రవాహం బాగా తగ్గిపోవడంతో ఈ సంవత్సరం రబీ పంటలకు జనవరి రెండో వారం నుంచి నీటిని ఆపేశారు. భూగర్భ జలాలు తగ్గిపోవడానికి ఇదీ ఒక కారణంగా కనిపిస్తోంది.

బోర్ల తవ్వకాలపై నిషేధం

జిల్లాలో 53 గ్రామాల్లో అధిక శాతం భూగర్భ జలాలు వినియోగిస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఇందులో రణస్థలం, లావేరు, జి.సిగడాం, పొందూరు మండలాలకు చెందిన గ్రామాలు ఉన్నాయి. రణస్థలంలో అత్యధికంగా 30 గ్రామాలున్నాయి. లావేరులో 14 గ్రామాలు, పొందూరులో ఐదు, జి.సిగడాంలో నాలుగు గ్రామాలున్నాయి. ఆంధ్రప్రదేశ్ వాటర్, ల్యాండ్, ట్రీస్ యాక్టు-2002 ప్రకారం వీటిని అధిక భూగర్భ జలాల వినియోగిస్తున్న గ్రామాల జాబితాలో చేర్చింది. దీంతో తాగునీటి అవసరాలకు తప్ప ఈ గ్రామాల్లో బోర్ల తవ్వకూడదంటూ ఈ ఏడాది జనవరి 23న నోటిఫికేషన వెలువరించింది. దీంతో పాటు ఇసుక, గనుల తవ్వకాలు చేపట్టకూడదని సూచించింది.

భానుడి భగభగ

బూర్జ : నిర్మానుష్యంగా ఉన్న పాలకొండ-శ్రీకాకుళం ప్రధాన రోడ్డు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్, కవిటి, బూర్జ

ఏప్రిల్ మొదటి వారంలోనే భానుడి భగభగలు మొదలయ్యాయి. ఉదయం 8 గంటల నుండే ఎండ తీవ్రత మొదలవడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. దీంతో గ్రామాలతో పాటు పట్టణాల్లోని వీధులు జనాలు లేక బోసిపోయాయి. మరోవైపు పింఛనుదారులకు వేడి సెగలు తప్పలేదు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం, వేడి గాలులు వీస్తుండడంతో చాలామంది లబ్ధిదారులు ఇబ్బందులకు గురయ్యారు. ఉపాధి హామీ కూలీలు, రైతులు, పశు పక్ష్యాదులు వేడుగాలుల తీవ్రతకు గురయ్యాయి. వెరసి ఏప్రిల్ మొదటి వారం నుంచే వేడి తీవ్రత పెరిగిపోవడంతో భవిష్యత్ ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆమదాలవలస మండలంలో 42.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని తహశీల్దార్ కార్యాలయం ఎఎస్ఐ బెండి నారాయణరావు తెలిపారు. ప్రస్తుతం నమోదైన గరిష్ట ఉష్ణోగ్రతల ఆధారంగా జిల్లా ఆరెంజ్ జోన్లో ఉంది. మరింత పెరిగితే రెడ్ జోన్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. జిల్లా కేంద్రానికి నిత్యం 50 వేల మంది వస్తూ... వెళుంటారు. జిల్లా కేంద్రాల్లో ప్రధాన కూడళ్లలో చలువ పం దిళ్లు, చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కానీ, బస్టాండ్, రద్దీ ప్రదేశాల్లో తాగునీటి సౌకర్యాలు కానరావడం లేదు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను వైద్య, ఆరోగ్యశాఖ అందుబాటులో ఉంచాల్సి ఉన్నా.. పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

చెక్‌పోస్టు తనిఖీ

సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

ప్రజాశక్తి- మెళియాపుట్టి

జిల్లా సరిహద్దుగా ఉన్న మెళియాపుట్టి మండలంలో గొప్పిలి-రంపకానా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును ఎస్‌పి జి.ఆర్.రాధిక శుక్రవారం రాత్రి తనిఖీ చేశారు. ఈ మేరకు వాహనాల రాకపోకలు తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున చెక్‌పోస్టు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటుసారా, గంజాయి రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈమె వెంట టెక్కలి డిఎస్‌పి డి.బాలచంద్రారెడ్డి, పాతపట్నం సిఐ నల్లి సాయి, ఎస్ఐ టి.రాజేష్, ఎఎస్ఐలు నరసింగరావు, అప్పన్న ఉన్నారు. అలాగే సారవకోట, పాతపట్నం, మెళియాపుట్టి పోలింగ్ స్టేషన్ల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఫ్లయింగ్ స్కాడ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

IN THE HONOURABLE COURT OF THE PROHIBHITION AND EXCISE AT SRIKAKULAM
IA.275/2023 in OS.510/2023

Between:
Surendra Dharmana ---Petitioner/plaintiff
And:
Shree Raghavendra Infracon, Visakhapatnam rep by its Managing Partner Polumusu Sombabu and another
---Respondents / Defendants
To
D-2: Duda Katyani Devi w/o Late Bhavani shankar R/a Adilakshmi Apartments, New colony, Srikakulam District,

Notice to the 2nd Defendant / Respondent

It is to Inform you that the above i.e., IA.275/2023 in OS.510/2023 on the file of the Hon'ble Prohibition and Excise court at Srikakulam District is posted to 23-04-2024 for your appearance. you are here by directed to appear before the above Court **at 10:30 AM on 23-4-2024** in person or through advocate with out fail, Otherwise the matter will be decided in your absence.

// By Court order //

PALISETTI MURALIKRISHNA
Advocate, New Colony
Srikakulam, Cell: 9440371133.

IN THE HONOURABLE COURT OF THE PROHIBHITION AND EXCISE AT SRIKAKULAM
OS.510/2023

Between:
Surendra Dharmana ---Petitioner/plaintiff
And:
Shree Raghavendra Infracon, Visakhapatnam rep by its Managing Partner Polumusu Sombabu and another
---Respondents / Defendants
To
D-2: Duda Katyani Devi w/o Late Bhavani shankar R/a Adilakshmi Apartments, New colony, Srikakulam District,

Notice to the 2nd Defendant / Respondent

It is to Inform you that the above Suit i.e., OS.510/2023 on the file of the Hon'ble Prohibition and Excise court at Srikakulam District is posted to 23-04-2024 for your appearance. you are here by directed to appear before the above Court **at 10:30 AM on 23-4-2024** in person or through advocate with out fail, Otherwise the matter will be decided in your absence.

// By Court order //

PALISETTI MURALIKRISHNA
Advocate, New Colony
Srikakulam, Cell: 9440371133.

పౌర సమస్యలపై పోరు

చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

పౌర సమస్యలపై పోరు సాగించడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించగలమని పౌర సంక్షేమ సంఘం కమిటీ సభ్యులుగా ఎం.ఆదినారాయణమూర్తి అన్నారు. నగరంలోని ఎన్‌జిఒ హోమ్‌లో పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దుంపల రమణారావు అధ్యక్షతన పట్టణ పౌర సంక్షేమ సంఘం సమావేశం శుక్రవారం నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కె.సూరయ్య పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో చాలా కాలంగా పౌర సమస్యలు పేరుకు పోయి ఉన్నాయని, వాటి పరిష్కారానికి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నగర ప్రజలకు మెరుగైన మురుగు నీటి నిర్వహణ లేకపోవడంతో ఎక్కడికక్కడ మురుగు నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందుతున్నాయని అన్నారు. వాటివల్ల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడతున్నారన్నారు. దోమల నివారణకు కార్పొరేషన్ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అనారోగ్యంతో బాధపడు తున్న ప్రజలకు వైద్యం బారమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మురుగు నీటిని శుద్ధి చేయకుండా నాగావళి నదిలోకి విడిచి పెడుతున్నారని అన్నారు. దీనివల్ల నదిలో నీరు కలుతమవుతోందన్నారు. ఆ నీటిని తిరిగి నగర వాసులకు సరఫరా చేస్తుండడంతో రోగాల బారిన పడుతున్నారన్నారు. నీటి కాలుష్య నివారణా చర్యలు చేపట్టాలని కోరారు. నగర సమస్యలపై అధికారులు శ్రద్ధ చూపి, సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోతే పౌరులతో కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో భవిరి కృష్ణమూర్తి, నాగమణి, అల్లు మహాలక్ష్మి, పొందూరు అప్పారావు, పార్వతీశం, తేజేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నికున్నారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్‌గా ఎం.గోవర్ధనరావు, ఎ.వెంకటేశ్వర్లు, జి.పద్మావతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కాంగ్రెస్‌లోకి కృపారాణి

కాంగ్రెస్ పార్టీ కండువా వేస్తున్న షర్మిల

టెక్కలి: వైసిపి మాజీ జిల్లా అధ్యక్షులు, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, డాక్టర్ రామ్మోహనరావు దంపతులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కడప జిల్లా బద్వేల్‌లో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల శుక్రవారం బస్సు యాత్ర ప్రారంభించారు. ఈ మేరకు అక్కడికి వెళ్లి కాంగ్రెస్‌లో చేరడంతో షర్మిల పార్టీ కండువ వేసి ఆహ్వానించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని షర్మిల కృపారాణికి సూచించారు. శనివారానికి కృపారాణి టెక్కలి చేరుకోనున్నారు. ఈ విషయమై డిసిసి అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎవరు వచ్చినా చేర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. కృపారాణి చేరడంతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కానుందని అన్నారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : #11-2-13, 1st ఫ్లోర్, బియస్ఎన్ఎల్ ఆఫీసు దగ్గర, సూర్య మహల్ ఎదురు, శ్రీకాకుళం-532001

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-04-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 30.0 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #48-8-23/1, Lalitha Plaza, 1st Floor, Near Boy London Shop, DwarakaNagar, Visakhapatnam, నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#48-8-23/1, Lalitha Plaza, 1st Floor, Near Boy London Shop, DwarakaNagar, Visakhapatnam, PIN – 530018, CONTACT PERSON AREA MANAGER-NAGESH, CELL NO 89192-39576

మహారాజశ్రీ శ్రీకాకుళం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
EP101/2018 in OS 47/2018

Between:
Bodapati Surya Rao (died)
...Petitioner/Proposed/DHr
And:
Dhannana Rami Naidu ...JDr/Defendant
To
Dhanna Rami Naidu, S/o late Chinnam Naidu, Hindu, Business, Residing Bejjipuram Village, Laveru Mandalam, Srikakulam District.

పై నెంబరు గల అమలు పిటీషన్‌లో వాది పై కోర్టులో పిటీషన్ దాఖలు పరచియున్నాము. సదరు పిటీషవర్ మీకు నోటీసు నిమిత్తం **తేది 22-04-2024 ఉ॥ 10:30 గం॥ లకు** పై కోర్టులో మీరు స్వయంగా గానీ లేదా లాయర్ గారి ద్వారాగానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని ఎడల కోర్టువారు పై పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించడం అగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం. //

కురుమోజు శంకరరావు
పిటీషనర్ తరుపున న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్: 9491567435.

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
I.A.329/2023 in O.S.72/2019

Between:- **Pasupureddy Sujatha,**
---Petitioner /plaintiff.
And:-**Burra Bhargav & another**
---respondent/Defendants.
To,
2. Boyina Premakumari w/o late Ramanamurty, Hindu, aged 82 years, house wife residing at kotabommali Door No. 9-7-70 Srikakulam district
Proposed respondent/proposed defendant

పై నెంబర్ గల పిటిషన్‌లో మిమ్మలని **Proposed defendant** గా చేర్చమని కోరుతూ పిటిషనర్/వాది పై కోర్టులో పిటిషన్ వేసియున్నారు, పై పిటిషన్ మీ హాజరు నిమిత్తం **తేదీ 15-04-2024**న వాయిదా అయియున్నది. ఆ దినం మీరు పైకోర్టులో **ఉ॥ 10.30 గం॥ లకు** స్వయంగా గాని మీ తరుపు అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీకు గల అక్షేపణలు తెలియపరచు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు కేసు విచారించి తీర్మానించడమగును.

// కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం. //

కురుమోజు శంకరరావు
న్యాయవాది,
శ్రీకాకుళం, ఫోన్: 9491567435.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT TEKKALI
S.O.P. 02/2024

Between:-
1. Alagiri @Velampudi Anjali.
2. Alagiri Radhe Shyam.
3. Alagiri Hanush ---Petitioners.
And:-
1. Alagiri Lakshmi.
2. The Regional PF Commissioner-II, Sub Regional Office, White Field, 36 Lakshmi Complex, NH-4, K.R.Puram, Bangalore-560 036.
3. The State represented by the District Collector, Bangalore.
4. The Branch Manager, State Bank of India, BHPV Branch, Visakhapatnam-530 012.
---Respondents.

పై నెంబరు కేసులో **అలజంగి రమేష్‌బాబు** మరణించినందున వాళ్ల తాలుక వారసులు వారికి రావలసిన క్లైమ్‌లు కొరకు పై కోర్టులో **Succession certficate** కోసం దాఖలు చేయడమైనది. ఇంది విషయమై **తేది26-04-2024 దీన** పై కోర్టులో వాయిదా యున్నది. సదరు వాజ్యంపై ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలుగాని, objection గాని ఉన్న యెడల పై తేదీ నాడు పై కోర్టుకు **ఉ॥ 10.30ని॥** లను మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయి వారి తాలుకా objection తెలియజేయవలసినదిగా కోరడమైనది.

బి.వి. రవి, న్యాయవాది,
శ్రీకాకుళం, ఫోన్: 9581171998.

ప్రశాంత ఎన్నికల నిర్వహణే లక్ష్యం

జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్, గార

జిల్లాలో ప్రశాతం వాతావరణంలో స్వార్వత్రిక ఎన్నికలు జరిగేందుకు వీలుగా స్వేచ్ఛగా, శాంతి యుతంగా, హింసారహితంగా ఉండే ప్రదేశాల్లోనే పోలింగ్ కేంద్రాలు ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలోని గార మండలంలో శుక్రవారం పర్యటించారు. తహశీల్దార్ కార్యాలయాల్లో ఎన్నికల ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడారు. ఎఫ్ఎస్‌టి బృందాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఎన్నికల నిర్వహణలో కీలకంగా ఉన్న మండలస్థాయి అధికారులతో మాట్లాడారు. ప్రచార కార్యకలాపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం దిశానిర్దేశాల్లో ఎటువంటి తేడా వచ్చినా అందుకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రచార కార్యకలాపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అన్నారు. అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు పటిష్టంగా పనిచేసే విధంగా ముందుగానే తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఉండాలని సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటరు నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పర్యటనలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐ అనిల్‌కుమార్, సిఐ ఎల్.ఎస్.నాయుడు, ఎస్ఐ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

BEFORE OF THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR/ DISTRICT REGISTRAR, SRIKAKULAM
A.C.P.NO.127/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED Rep.by its Branch Manager, SRIKAKULAM ...DISPUTANT
And:
SUVVARI GOVINDA RAD & 4 Others
...OPPONENTS
To:
Opp.5: Suvvari Padma W/o.Govinda Rao, R/at P.No.35, MH No.343, 3rd Line, P.N.Colony, Gujarathipeta, Srikakulam Dist..

Please take notice that the above dispute is filed against Opp-1 and Four Others for Recovery of Rs.5,91,418/- and the same is posted to **26-04-2024** for the appearance of you i.e., Opponent No. 5 before the Deputy Registrar of Chits, Srikakulam **at 10-30 A.M.** if you fail to attend the Office of Deputy Registrar of Chits, Srikakulam on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By Order of the Deputy Registrar of Chits.)
PUDI RAMBABU
ADVOCATE FOR DISPUTANT
SRIKAKULAM.

BEFORE OF THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR/ DISTRICT REGISTRAR, SRIKAKULAM
A.C.P.NO.128/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED Rep.by its Branch Manager, SRIKAKULAM ...DISPUTANT
And:
KILLI THIRUPATHI RAO & 3 Others
...OPPONENTS
To:
Opp.1: Killi Thirupathi Rao S/o. Muddu Naidu, R/at Flot No.102, Radha Krishna Bhavan, New Colony, Srikakulam Dist.,
Opp.4: Gorle Meena Kumari W/o.Killi Thirupathi Rao, Flot No.102, Radha Krishna Bhavan, New Colony, Srikakulam Dist.,

Please take notice that the above dispute is filed against Opp-1 and Three Others for Recovery of Rs.9,80,305/- and the same is posted to **26-04-2024** for the appearance of you i.e., Opponents No.1 & 4 before the Deputy Registrar of Chits, Srikakulam at 10-30 A.M. if you fail to attend the Office of Deputy Registrar of Chits, Srikakulam on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By Order of the Deputy Registrar of Chits.)
PUDI RAMBABU
ADVOCATE FOR DISPUTANT
SRIKAKULAM.

BEFORE OF THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR/ DISTRICT REGISTRAR, SRIKAKULAM
A.C.P.NO.129/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED Rep.by its Branch Manager, SRIKAKULAM ...DISPUTANT
And:
POTHANGI PAPA RAO& 4 Others
...OPPONENTS
To:
Opp.5: Vaddi Jagadeesh S/o.Tirupathi Rao, w/as Track MNTR-IV, E.Co.Railway, Naupada RS, Palasa, Srikakulam Dist.,

Please take notice that the above dispute is filed against Opp-1 and Four Others for Recovery of Rs.51,360/- and the same is posted to **26-04-2024** for the appearance of you i.e., Opponent No. 5 before the Deputy Registrar of Chits, Srikakulam at **10-30 A.M.** if you fail to attend the Office of Deputy Registrar of Chits, Srikakulam on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By Order of the Deputy Registrar of Chits)
PUDI RAMBABU
ADVOCATE FOR DISPUTANT
SRIKAKULAM.

BEFORE OF THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR/ DISTRICT REGISTRAR, SRIKAKULAM
A.C.P.NO.132/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED Rep.by its Branch Manager, SRIKAKULAM ...DISPUTANT
And:
TEMBURU MADHU & 4 Others
...OPPONENTS
TO:
Opp.5: Gedela Dorababu S/o.Rama Murthy, w/as S.G.Teacher, MCE School, Gujarathipeta, Srikakulam dist.,

Please take notice that the above dispute is filed against Opp-1 and Four Others for Recovery of Rs.4,86,629/- and the same is posted to **26-04-2024** for the appearance of you i.e., Opponent No.5 before the Deputy Registrar of Chits, Srikakulam **at 10-30 A.M.** if you fail to attend the Office of Deputy Registrar of Chits, Srikakulam on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By Order of the Deputy Registrar of Chits.)
PUDI RAMBABU
ADVOCATE FOR DISPUTANT
SRIKAKULAM.

BEFORE OF THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR/ DISTRICT REGISTRAR, SRIKAKULAM
A.C.P.NO.133/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED Rep.by its Branch Manager, SRIKAKULAM
... DISPUTANT
And: **TEMBURU MADHU & 4 Others**
...OPPONENTS
To:
OPP.3: Gedela Dorababu, S/o, Rama Murthy, W/as S.G. Teacher, MCE School,Gujarathipeta, Srikakulam.

Please take notice that the above Dispute is Filed against Opp-1 and Four Others for Recovery of Rs.4,86,697/- and the same is posted to **26-04-2024** for the appearance of you i.e., Opponent No.3 before the Deputy Registrar of Chits, Srikakulam **at 10-30 A.M.** if you fail to attend the Office of Deputy Registrar of Chits, Srikakulam on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By Order of the Deputy Registrar of Chits)
PUDI RAMBABU
ADVOCATE FOR DISPUTANT
SRIKAKULAM.

మాట్లాడుతున్న వరప్రసాద్ కుమార్

మార్ట్ ఏర్పాటుకు నాబార్డు కృషి

ప్రజాశక్తి- రణస్థలం

నాబార్డు వ్యవసాయ గ్రామీణాభివృద్ధి ఎపి ప్రాంతీయ కార్యాలయం అమరావతి ఆర్థిక సహకారంతో యూత్ క్లబ్ బెజ్జిపురం ఆధ్వర్యంలో రణస్థలం, లావేరులో జెఆర్.పురం, తాళ్లవలస గ్రామాల్లో 60 మంది స్వయంశక్తి సంఘ మహిళలకు చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారీ 30 రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం స్థానిక దేవీశ్రీ కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ కప్పిలి వరప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ విజయవంతం చేసిన మహిళలకు అవసరమైన పెట్టుబడి నిమిత్తం స్థానిక బ్యాంకులకు అనుసంధానం చేస్తూ వారు తయారు చేసిన వస్తువులకు మార్కెటింగ్ చేసుకునేందుకు రూరల్ మార్ట్ ఏర్పాటుకు నాబార్డు ద్వారా కృషి చేస్తామన్నారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అలాగే యూత్ క్లబ్ అధ్యక్షుడు మేడూరి ప్రసాదరావు మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు తమ సంస్థ ద్వారా మార్కెటింగ్ చేయుటకు సోషల్ వెల్ఫేర్ శాఖ, శిశు సంక్షేమ శాఖలతో మాట్లాడి పిల్లలకు చిరుధాన్యాలతో తయారు చేసిన పదార్థాలు అందజేయుటకు అవకాశమైన కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డిసిసిబి సూపర్‌వైజర్ పోలినాయుడు, యూత్ క్లబ్ కోశాధికారి గంట్యాడ అప్పలనాయుడు, అడ్వయిజరీ బోర్డు మెంబర్ మేడూరి శేషగిరిరావు, సిబ్బంది సున్నా శ్రీనివాసరావు, లక్షణరావు, దుర్గారావు, అప్పన్న పాల్గొన్నారు.

జిఎన్ జ్యూయలరీలో ఉగాది ఆఫర్లు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

జిల్లాలోని శ్రీకాకుళం, నరసన్నపేట, పలాస-కాశీబుగ్గ పట్టణాల్లో జిఎన్ జ్యూయలరీ ఉగాది ఆఫర్లు పెట్టినట్టు జిఎన్ యాజమాన్యం డైరెక్టర్లు గుడ్ల కృష్ణారావు, గుడ్ల శ్యామ్ కుమార్ తెలిపారు. నగరంలోని జిఎన్ జ్యూయలరీ షో రూమ్‌లో శుక్రవారం వారు మాట్లాడారు. శుక్రవారం నుంచి ఉగాది వరకు ఈ ఆఫర్లు వర్తిస్తాయని తెలిపారు. వజ్రాల జోకర్స్ బ్యాంగిల్స్ ఇయర్ రింగ్స్ హారం నక్లెస్, ఫైన్స్ మరెన్నో వస్తువులు లభ్యమవుతాయని అన్నారు. వీటిని అన్నిటికీ డెలివరీ రోజు ధర తగ్గితే తగ్గిన ధరకే ఆభరణాలు పొందవచ్చు అన్నారు. డెలివరీ రోజు ధర పెరిగితే మీరు లాక్ చేసిన ధరకే ఆభరణాలు పొందవచ్చు అని వివరించారు. ప్రతి కొనుగోలు పైనా కచ్చితమైన బహుమతి అందజేస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఎల్‌విఆర్‌లో ఫ్రెషర్స్ డే

నరసన్నపేట: స్థానిక ఎల్‌విఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. 4వ సెమిస్టర్ పరీక్షల ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు బి.రోజా 10/10 యూనివర్సిటీ టాపర్, జి.గాయత్రి, డి.సురేష్, డి.జయలక్ష్మి, ఆర్.సాత్విక్ నగదు ప్రోత్సాహం ఇచ్చి సన్మానించారు. అనంతరం సినీ గేయాలకు డాన్సులు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజారావుకు ఉగాది పురస్కారం

ఆమదాలవలస: మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆధ్వర్యంలో జరిగిన క్రోధి ఉగాది కవి సమ్మేళనంలో పట్టణానికి చెందిన రచయిత కప్పిలి వెంకట రాజారావుకు "మన్నించు మా జననున్ణి" అనే కవితను చదివి సినీగేయ రచయిత భువన చంద్ర చేతులమీదుగా ఉగాది పురస్కారం అందుకున్నారు. దేశ వ్యాప్తంగా 60 మంది రచయితలు పాల్గొన్న సభలో రాజారావు ఈ సత్కారం అందుకున్నారు. మద్రాసు యూనివర్సిటీ తెలుగు ఆచార్యులు ఎం.శంకరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. కప్పిలి వెంకట రాజారావుకు అవార్డు రావడం పట్ల పట్టణంలోని రచయితలు, ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులపై వేధింపులు తగదు

శ్రీకాకుళం అర్బన్: ప్రయివేట్ స్కూళ్లలో ఉచిత సీట్లలో చదువుతున్న పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించాలని యాజమాన్యం వేధింపులకు గురిచేయడం సరికాదని ఆర్‌టిఐ యాక్ట్ స్టూడెంట్స్, పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ వై.చలపతి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా హక్కు చట్టం అమలులో భాగంగా ప్రయివేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను ఒకటో తరగతిలో చదువుతున్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి పేద విద్యార్థులు చదువుకునేందుకు వీలు కల్పిస్తూ ప్రభుత్వాలు జిఒ ఇచ్చాయని అన్నారు. మండల విద్యాశాఖ నుంచి లిఖిత పూర్వకమైన ఆదేశాలు ఉన్నా... యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నాయని అన్నారు. దీంతో తల్లిదండ్రులు మనోవేదనకు గురవుతున్నారని అన్నారు.

వందో రోజుకు దీక్ష

కవిటి: బెంతుఒరియా సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయానికి నిరసనగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 100 రోజులకు చేరుకున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదని బెంతు ఒరియాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సామాజిక వర్గానికి పుట్టినిల్లులో కులం, ఉపకులం పేరుతో కూడిన ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ (కమ్యూనిటీ, క్యాస్ట్, డేట్ ఆఫ్ బర్త్) జారీ చేయకపోవడంతో తమ విద్యార్థులకు ఎవి ఉన్నత విద్యానందలి నిర్వహించే ఏ కౌన్సిలింగ్‌లో సీట్లు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్, జెవికె పథకాలు కూడా రావడం లేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఈ దీక్షలో రజనీ కుమార్ దొళాయి, సుమన్ బిసాయి, శ్రీకాంత్ పురియా, బృందావన్ బిసాయి పాల్గొన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

పలాస: పలాస మంత్రి కార్యాలయంలో శుక్రవారం వజ్రపుకొత్తూరు మండలం పల్లిపురం పంచాయతీ హుకుంపేట అరుణోదయ సేవాసంఘం సభ్యులు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో వైసిపిలో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వంక రామ్ కుమార్, గురుప్రసాద్ కొమర, వంక సూరరాజు, వంక రామారావు, యర్రన్న కొమర నారాయణ తదితరులున్నారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ఉదయ్ కుమార్, వైస్ ఎంపిపి రాజు, పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధుకేశవరావు, గురు ప్రసాద్, ఉపేంద్ర, ఉమా మహేశ్వరరావు, హేమంత్ పాల్గొన్నారు.

14న ఓటు హక్కుపై అవగాహనా ర్యాలీ

శ్రీకాకుళం అర్బన్: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును నిర్భయంగా, నిజాయితీగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరుతూ ఈ నెల 14న అవగాహనా ర్యాలీ నిర్వహిస్తున్నామని వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గేదెల ఇందిరా ప్రసాద్ తెలిపారు. జెసి ఎం.నవీన్ సూచనల మేరకు కలెక్టరేట్ ఆవరణలో స్వచ్ఛంద సంస్థల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఏడు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ర్యాలీలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ, సమూన్, జెసి, నగరపాలక సంస్థ కమిషనర్ హాజరుకానున్నట్లు తెలిపారు. యువజన సర్వీసుల శాఖ, శ్రీకాకుళం జిల్లా క్రీడాభివృద్ధి శాఖలతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వాకర్స్ డిప్యూటీ గవర్నర్ ఎస్.జోగి నాయుడు, గజెట్స్ కళాకారుల డాక్టర్ మంచికి వాసుదేవరావు, గుడ్ల సత్యనారాయణ, జిల్ ఫౌండేషన్ ప్రతినిధి జాడ సాయి పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత జగ్జీవన్‌రామ్

శ్రీకాకుళం అర్బన్ : చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న డిఆర్ఒ గణపతిరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అణగారిన ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన ఆదర్శమూర్తి బాబూ జగ్జీవన్‌రామ్ అని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు అన్నారు. కలెక్టరేట్‌లో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ సామాజిక స్పృహతోనే సామాన్యుడు అసమాన్యుడుగా ఉద్భవిస్తారన్నారు. రాజకీయాల్లో అతని జీవితం స్ఫూర్తి దాయకమన్నారు. విద్యావేత్తగా, వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సాకారం చేసిన భారత తొలి దళిత ఉపప్రధాని అని కొనియాడారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విశ్వమోహన్‌రెడ్డి, డిఇఒ కె.వెంకటేశ్వరరావు, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి గడ్డెమ్మ, జిల్లా చీఫ్ కోచ్ శ్రీధర్, జిల్లా పర్యటక అధికారి నారాయణరావు, సెట్‌శ్రీ సిఇఒ ప్రసాదరావు, డిపిఆర్ఒ కె.చెన్నకేశవరావు పాల్గొన్నారు.

దళిత సంఘాల ఆధ్వర్యాన...

అరసవల్లి కూడలిలో జగ్జవన్‌రామ్ విగ్రహానికి దళిత సంఘాల జెఎసి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కల్లేపల్లి రామ్‌గోపాల్, మిస్కా కృష్ణయ్య, గణేష్, బొడ్డేపల్లి భూపతిరావు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యాన...

అరసవల్లిలో మాజీ మంత్రి గుండ అప్పల సూర్య నారాయణ, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి జగ్జవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

ఎచ్చెర్ల : రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, ఒఎస్‌డి సుధాకర్‌బాబు, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ మోహన్‌కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ ఆసిరినాయుడు, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పెద్దింటి ముకుందరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు వావిలపల్లి సింహాచలం, డాక్టర్ బి.శ్రీధర్, డాక్టర్ రాకోటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పలాస: కాశీబుగ్గ సంత మైదానంలో దళితహక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పిలక కృష్ణారావు, అధ్యక్షులు తెప్ప పాపారావు, కార్యదర్శి నగిరి తారకరామారావు, ట్రెజరర్ కోన రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ పుర్ణాన అప్పలరాజు, దుర్యోధన మాస్టారు, బోనెల ప్రవీణ్ కుమార్, కమిటీసభ్యులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల : నివాళ్లర్పిస్తున్న డైరెక్టర్ బాలాజీ తదితరులు

ఆమదాలవలస : నివాళ్లర్పిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఆమదాలవలస: మండలంలోని గాజుల కొలివలసలో ఎంఆర్‌పిఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు లోపింటి నారాయణరావు ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో రాడ విజయ్‌కుమార్, సవలాపురపు భాస్కరరావు, రామారావు, కుర్మాన గణేష్, అశోక్, ప్రతాప్, కుర్మాన అశోక్, ఉర్లాపు విజయ్, నవిరి శ్రీను పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటా ప్రచారం

కొత్తూరు : ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న శ్రీకృష్ణ

ప్రజాశక్తి- కొత్తూరు

మండల కేంద్రమైన కొత్తూరులో కొత్త కొత్తూరు, నాలుగురోడ్ల కూడలి, కర్లెమ్మ పంచాయతీలో నేతాజీనగర్, ప్రభుత్వ కళాశాల రహదారిలో శుక్రవారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతిని గెలిపించాలని ఎమ్మెల్యే తనయుడు ఓం శ్రీకష్ణ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈయనతో పాటు వైసిపి మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, సర్పంచ్ సాధుబాబు, ఎంపిటిసిలు వి.లక్ష్మీనారాయణ, జి.ఆనందరావు, ఎ.నాగేశ్వరరావు, బి.శ్రీను పాల్గొన్నారు.

బూర్జ: కేవలం రాజకీయ లబ్ధి కోసమే వైసిపి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని జిల్లా క్రీడా సంఘం అధ్యక్షుడు తమ్మినేని చిరంజీవి నాగు అన్నారు. మండలంలోని మామిడి వలసలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టిట్కో డైరెక్టర్ కె.గోవిందరావు, జెడ్‌పిటిసి రామారావు, వైస్ ఎంపిపిలు బి.సూర్యరావు, కరణం కృష్ణంనాయుడు, ఎంపిపి ప్రతినిధి నాగేశ్వరరావు, ఎంపిటిసి గుమ్మడి రాంబాబు, సాకేటి శ్రీనివాసరావు, తులసి, సర్పంచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : మండలంలోని మేఘవరం పంచాయతీలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పాల వసంతరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, ఎంపిపి ఎం.రాజేశ్వరి, వైస్ ఎంపిపి ప్రతినిధి నక్క భీమారావు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కోత సతీష్, సర్పంచ్ పరపటి సునీతారెడ్డి పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : టెక్కలి ఎన్‌టిఆర్ కాలనీలో ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి మహిళా జిల్లా అధ్యక్షులు చింతాడ మంజు, సర్పంచ్ గొండెలి సుజాత, ఎంపిటిసిలు కూన పార్వతి, పీత హేమలత, వాకాడ శ్రీధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కిల్లి అజయ్, జెసిఎస్ కన్వీనర్ సిగిలిపల్లి మోహనరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు సత్తార్ సత్యం, టెక్కలి టౌన్ అధ్యక్షుడు తమ్మన్నగారి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

పాతపట్నం : గుడ్ మార్నింగ్‌లో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతికి మద్దతుగా ఆమె కుమారుడు రెడ్డి శ్రవణ్ కుమార్ తెంబూరులో పర్యటించి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి లింగాల ఉషారాణి, వైస్ ఎంపిపి ప్రదీప్, తెంబూరు సర్పంచ్ బెనియా వెంకటరమణ, వైస్ సర్పంచ్ ఎర్ర ఈశ్వరరావు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని కొత్తపేట పంచాయతీలో ఇందిరమ్మ కాలనీ, తారకరామ కాలనీల్లో ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నూన సత్యరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి వైఎస్ ఎంపిపి దుక్క రోజా, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సచివాలయ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు తదితరులు ఎన్నికల ప్రచారం చేశారు.

ఇచ్ఛాపురం : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ గెలుపునకు మున్సిపల్ చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి పదో వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్లు తేజా, పి.మధుమూర్తి, పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, వైసిపి నాయకులు రాంజీ, ఈశ్వర్‌రెడ్డి విజయ భాస్కరరెడ్డి, కాళ్ల సత్యం, త్రినాథ్, లోకానథంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : వజ్రపుకొత్తూరులో వైసిపి ఎమ్మెల్యే దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పి.తిలక్‌లకు మద్దతుగా పిఎసిఎస్ చైర్మన్ దువ్వాడ మధుకేశవరావు, వైసిపి మండల అధ్యక్షుడు పి.గురయ్యనాయుడు, ఎంపిటిసి ప్రతినిధి బమ్మిడి మోహనరావు, వైస్ ఎంపిపి వంక రాజు, సచివాలయ కో-ఆర్డినేటర్ వడ్డి కరుణాకర్, ఎంపిటిసి మాజీ సభ్యులు ఇరోతు హేమంతరాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పట్టించుకోని 'కోట'

ప్రజాశక్తి- ఆమదాలవలస

అధికార వైసిపిలో నెలకొన్న గ్రూపుల గోల వైసిపి అభ్యర్థి, స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రచారానికి పార్టీలోని అసమ్మతి నాయకులు ఎటువంటి సహాయ సహకారాలు అందించకపోవడం చర్చనీయాంశంగా మారింది. వైసిపిలో సువ్వారి గాంధీ, కోట గోవిందరావు, చింతాడ రవికుమార్‌లు స్పీకర్ తమ్మినేని సీతారాంను విభేదించి గత కొంత కాలం నుంచి వేరువేరు కార్యక్రమాలు చేపట్టడం పాఠకులకు విధితమే. ఇటీవల గాంధీ వైసిపికి రాజీనామా చేసి అసెంబ్లీ ఎన్నికలకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఇప్పటికే నియోజకవర్గంలో ముమ్మర ప్రచారం కొనసాగిస్తున్నారు. చింతాడ రవికుమార్ ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిశీలకునిగా తనవంతు పాత్ర పోషిస్తూ ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రచారానికి కొంత దూరంగా ఉన్నారు. అలాగే కోట గోవిందరావు కూడా ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. శుక్రవారం స్పీకర్ తమ్మినేని సీతారాం మండలంలోని తమ్మయ్య పేటలో ప్రచారం నిర్వహించారు. సీనియర్ వైసిపి నాయకులు గోవిందరావు ఇంటికి వెళ్లి తమ్మినేని సీతారాం రానున్న ఎన్నికల్లో ఓటు వేయమని అభ్యర్థించి చేతులు జోడించి నమస్కరిస్తున్నప్పటికీ కోట మాత్రం పోస్టర్‌ను చదువుతూ ప్రతి నమస్కారం కూడా చేయకపోవడం ప్రచారంలో పాల్గొన్న వైసిపి కార్యకర్తలు, నాయకులకు ఖంగుతిన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కోట గోవిందరావు భార్య కృష్ణకుమారి వైసిపి తరపున ఎంపిటిసి ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ స్పీకర్ సీతారాం ఆమెను ఓడించి టిడిపి తరపున పోటీ చేసిన సొంత వదిన తమ్మినేని భారతిని గెలిపించి కోట గోవిందరావుకు చెక్ పెట్టారని కోట అభిమానులు చెబుతున్నారు. నేడు స్పీకర్ కోట గోవిందరావు స్వగృహానికి వెళ్లి ఓటు అభ్యర్థించినప్పటికీ ఆయన పట్టించుకోకపోవడంతో స్పీకర్ అవమాన భారంతో వెనుతిరిగారని అదే తమకు కొండంత బలాన్ని ఇచ్చిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మా ఓటమిని చూసిన తమ్మినేనికి నేడు తగిన శాస్తి జరిగిందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆయన ఓటమి చవిచూసే వరకు తమకు మనశ్శాంతి లేదని పలువురు చెప్పడం గమనార్హం. ఇదిలా ఉంటే తమ్మినేని శాసనసభలో తన కనుసైగ ఆదేశాలతో శాసించిన సభాపతి నియోజకవర్గంలోని వైసిపి గ్రూపులను అదుపు చేసుకోవడంలో విఫలమయ్యారని పలువురు చర్చించుకుంటున్నారు.

ఓటు వేయాలని గోవిందరావును అభ్యర్థిస్తున్న సీతారాం

'సూపర్ సిక్స్'పై ప్రచారం

ప్రజాశక్తి- పొందూరు

సిఎం జగన్‌మోహన్ రెడ్డిని ఓటమి భయం వెంటాడుతుండడంతో పింఛన్లపై కుటిల రాజకీయాలు చేస్తున్నాడని టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ ఆరోపించారు. మండలం కనిమెట్టలో శుక్రవారం శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము వాలంటీర్లకు వ్యతిరేకం కాదని, వాస్తవాలను వారు గ్రహించాలన్నారు. పింఛనుదారులకు సకాలంలో అందించాల్సిన పింఛన్ల సొమ్మును విడుదల చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మంచం పట్టిన, నడవలేని వారికి ఇంటివద్దనే పింఛన్లను పంపిణీ చేయాలని ఇసి ఆదేశించినప్పటికీ వారిని గ్రామాల్లో మంచాలపై తిప్పుతూ తమ రాజకీయ లబ్ధికోసం ఎంతటి నీచానికైనా దిగజారుతారని రాష్ట్ర ప్రజలకు అర్థమైందన్నారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయనున్న సూపర్‌సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కూన వెంకట సత్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్, మాజీ సర్పంచ్ అన్నెపు శ్రీనివాసరావు, ఎంపిటిసి ప్రతినిధి కూన కృష్ణ, టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, బలగ శంకర భాస్కరరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మండలంలోని డొంకూరులో ఎమ్మెల్యే బెందాళం అశోక్ విస్తృతంగా ప్రచారం చేపట్టి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సహదేవ్ రెడ్డి, దక్కత ఏకంబారి, కొండ శంకర్‌రెడ్డి, దున్న లోకేశ్, సూర్యనారాయణ, దక్కత కామేశ్వరరావు, జానకిరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి అశోక్‌కు మద్దతుగా బిజెపి కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి, ఆసి సత్యం, బి.రమణమూర్తి, కాళిదాసు, కృష్ణవేణిలు ప్రచారం నిర్వహించారు.

కవిటి : టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బెందాళం అశోక్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన భార్య నీలోత్పల కోరారు. మండలంలోని చిన్నమెళియాపుట్టుగ, పెద్దమెళియాపుట్టిగ, డొంకపుట్టుగ, సూరిపుట్టుగ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

నరసన్నపేట : మండలంలోని దుకాలపాడు, తండ్యాలపేట, దుకాలపాడు గ్రామాల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బగ్గ రమణమూర్తి ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలోబగ్గ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పొందూరు : పోస్టర్‌ను అందజేస్తున్న రవికుమార్

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని 5వ డివిజన్ పరిధిలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రెల్ల గోపి, రెల్ల శ్రీను, జనసేన నాయకులు నాగేంద్ర, శరత్, సంతోష్ పాల్గొన్నారు.

టెక్కలి : మండలంలోని పెద్దరోకలపల్లి పంచాయతీలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరి సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎం.దమయంతి, హనుమంతు రామకృష్ణ, చాపర గణపతి, మట్ట పురుషోత్తం, మామిడి రాము, కోళ్ల లవకుమార్, జీర్ వెంకటరెడ్డి, దల్లి ప్రసాద్‌రెడ్డి, రేయ్యి ప్రీతేష్, ఇప్పిలి జగదీష్ పాల్గొన్నారు.

జగన్‌వి శవ రాజకీయాలు

పలాస : మాట్లాడుతున్న ఎంపీ రామ్మోహన్ నాయుడు

ఎంపీ రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి- పలాస

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన రాజకీయ చరిత్రలో శవ రాజకీయాలు చేస్తున్నారని, జగన్ తండ్రి రాజశేఖరరెడ్డి మృతి చెందితే ఒకవైపు తండ్రి దహన సంస్కారణలు చేయక ముందే ముఖ్యమంత్రి పదవి కోసం ఎమ్మెల్యేలు నుంచి సంతకాల సేకరణ చేశారని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు విమర్శించారు. మండలంలోని గరుడఖండిలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష సమక్షంలో శుక్రవారం 50 కుటుంబాలు టిడిపిలోకి చేరాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో తన చిన్నాన్న వివేకానంద రెడ్డి మృతిని అడ్డుపెట్టుకుని అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నదులను అనుసంధానం చేసి శ్రీకాకుళం నుంచి ఇచ్ఛాపురం వరకు రెండు పంటలు పండించేందుకు సాగునీరు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. వంద రోజుల్లో మెగా డిఎస్‌సి విడుదల చేస్తామన్నారు. పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు ఐదేళ్లలో ఒక్క చుక్క వంశధార నీరు శివారు భూములకు సరఫరా చేయలేదన్నారు. పలాసలో కొండలు, గుట్టలు, వాగులు, వంకలు సైతం ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. ఆఫ్‌షోర్ రిజర్వాయరు పూర్తిచేసి ఎన్నికలకు వెళ్తామని చెప్పిన మంత్రి ఐదేళ్లలో తట్టెడు మట్టి వేయలేదన్నారు. వైసిపి నాయకులు మింగిన ప్రతి పైసానూ తిరిగి కక్కించి ప్రజల కోసం ఖర్చు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి దువ్వాడ కృష్ణమూర్తి నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు దువ్వాడ హేంబాబు చౌదరి, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : మోసపూరిత హామీలతో వైసిపి అధికారంలోకి వచ్చిందని ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు. మండలంలోని పల్లిసారథిలో బహిరంగ సభ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, జనసేన, బిజెపి సమన్వయకర్తలు డాక్టర్ వి.దుర్గారావు, కొర్రాయి బాలకృష్ణ, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సూరాడ మోహనరావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దువ్వాడ హేమబాబు చౌదరి, మాజీ ఎంపిపి జి.వసంతస్వామి పాల్గొన్నారు.

మందస : సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎంపీ రామ్మోహన్ నాయుడు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష పిలుపునిచ్చారు. మండలంలోని హరిపురం నరేష్ ఫంక్షన్ హాల్‌లో ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు దుర్గారావు, సంతోష్ పండ, కొత్త గోపాల్, పలాస నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రామానంద్ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలవలస వైకుంఠరావు, మందస మండల పార్టీ అధ్యక్షులు దుదిష్టి పాత్రో, కోరాయి బాలకృష్ణ, విఠల్‌రావు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

పలాస: పలాస టిడిపి కార్యాలయంలో శుక్రవారం మందస మండలం చాపరాయి, రామరాయి, గెడ్డవీధి, కొండలోగాంకు చెందిన 50 కుటుంబాల వైసిపి నాయకులు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మందస మండల పార్టీ అధ్యక్షుడు భావన దుర్యోధన, రట్టి లింగరాజు, తమిరి భాస్కరరావు, లబ్బ రుద్రయ్య, దేబాసిస్ పండా, హరికృష్ణ, లఖియా పాల్గొన్నారు.

ఆమదాలవలస: పట్టణంలోని వస్త్ర వ్యాపారులు పలువురు టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్‌ను కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాపారులు రవికుమార్ దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లారు. వర్తక సంఘం నాయకులు జామి గోపి, సానా కిషోర్, బగాది భాస్కరరావు ఆధ్వర్యంలో పలువురు వస్త్ర వర్తకులకు కూన రవికుమార్ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

అన్నదమ్ముల మధ్య కొట్లాట

- తమ్ముడు తోసేయడంతో అన్న మృతి
- టీ షర్ట్ కోసం ఘర్షణ

రమేష్ (ఫైల్)

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

అన్నదమ్ముల మధ్య టీ షర్ట్ కోసం పడిన ఘర్షణలో తలాభక్తుల రమేష్ (31) మృతి చెందిన సంఘటన మండలంలోని కాకరాపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తలాభక్తుల ఆదినారాయణ, రత్నాలకు రమేష్, సురేష్, నీలకంఠం అనే ముగ్గురు కుమారులు ఉన్నారు. రెండో కుమారుడు సురేష్ ఒడిశా రాష్ట్రంలో కార్పెంటరీగా పనులు చేస్తూ... జీవనం సాగిస్తున్నారు. ఇటీవల స్వగ్రామంలో జరిగిన ఓ వివాహానికి సురేష్ వచ్చారు. గురువారం రాత్రి అన్నదమ్ములిద్దరూ మద్యం తాగారు. ఈ సమయంలో సురేష్ టీ షర్ట్ అన్న రమేష్ దరించారు. టీ షర్ట్ ఇమ్మని అన్నను తమ్ముడు కోరారు. దీంతో వీరిద్దరి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. సురేష్ కోపోద్రిక్తుడై అన్న రమేష్‌ను మెడపెట్టు గెంటేశాడు. దీంతో రమేష్ కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయమైంది. వెంటనే కుటుంబ సభ్యులు కోటబొమ్మాళి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మార్గంమధ్యలో పరిస్థితి విషమించి మృత్యువాత పడ్డాడు. సమాచారం అందుకున్న టెక్కలి సిఐ పైడయ్య సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎస్ఐ పి.సిద్ధార్థ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. భార్య కొద్ది రోజులుగా కన్నవారింట్లో ఉంటుంది.

టిడిపి నాయకుడు మృతి

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని ఆర్‌ఆర్ కాలనీకి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు గొర్లె రామశంకర్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. వంశధార రిజర్వాయర్ తులగాం నిర్వాసితుడిగా ఆర్‌ఆర్ కాలనీ వద్ద నివాసం ఉంటూ మండలంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అనుచరుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. రామశంకర్ మృతికి రవికుమార్ సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. మండల పార్టీ అధ్యక్షులు నూక రాజు, నాయకులు చౌదాల గోవిందరావు ఆయన స్వగృహానికి చేరుకొని మతదేహంపై టిడిపి జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. రామ్ శంకర్ కుటుంబ సభ్యులకు టిడిపి అండగా నిలుస్తుందని నూక రాజు తెలిపారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి- లావేరు

ఎన్‌డిఎ కూటమి బలపర్చిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే అభ్యర్థి నదుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం పార్లమెంట్ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడులను గెలిపించాలని టిడిపి మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్ అన్నారు. శుక్రవారం బెజ్జిపురంలో ఉపాధిహామీ కూలీలతో జయహో బిసి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం కొనసాగలంటే సిఎంగా చంద్రబాబు నాయుడును చేయాలన్నారు. బిసిలను జగన్ ప్రభుత్వం అన్ని విధాలా మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి ఇజ్జాడ శ్రీనువాసరావు, ఎచ్చెర్ల మాజీ ఎఎంసి చైర్మన్ యినప కుర్తి తోటయ్యదొర, మాజీ జెడ్‌పిటిసి పి.మధుబాబు, మాజీ ఎంపిపి మీసాల వెంకటరమణ, దన్నాన శ్రీనువాసరావు, అప్పారావు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగేంద్ర

పింఛనుదారులను కష్టపెట్టారు

బూర్జ: స్వార్థ రాజకీయాల కోసం పండుటాకులను, వికలాంగులను సైతం కష్టపెట్టారని జనసేన మండల అధ్యక్షుడు కొత్తకోట నాగేంద్ర అన్నారు. శుక్రవారం మండలంలోని కొల్లివలస పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు అధికారం కోసం ఎటువంటి అరాచకాలకైనా పాల్పడే వైసిపి నేతల చూపు ఇప్పుడు వృద్ధులు, వికలాంగులపై పడిందని ధ్వజమెత్తారు. వైసిపి నేతల స్వార్థ రాజకీయాల ఊబిలు వాలంటీర్లు పడకూడదని, ఇప్పటికే ఐదేళ్లు జీవితాలు నాశనం చేసుకున్నారన్నారు. సమావేశంలో తూర్పుకాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్ల జయరాం, కోరుకొండ మల్లేశ్వరరావు, మామిడి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి

ఆమదాలవలస: సార్వత్రిక ఎన్నికల్లో 18 ఏళ్లు పైబడిన వయోజనులందరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని, పల్లె పల్లెలో మహిళలకు ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తున్నట్లు వైఎస్ఆర్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలో దూసి, గాజుల కొల్లివలస, శ్రీహరిపురంలో ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెలుగు క్లస్టర్ కో-ఆర్డినేటర్ మామిడి చంద్రరావు, రామప్పడు, అధ్యక్షురాలు విజయలక్ష్మి, విఒఎలు సువర్ణ, జయసుధ, గ్రామ సంఘం లీడర్లు, కుమారి, లక్ష్మి, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

శ్రీకాకుళం అర్బన్: సేవా కార్యక్రమాల్లో భాగంగా లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యాన క్లబ్ కార్యాలంలో పేదలకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పొన్నాడ రవికుమార్, మెంటార్ నటుకులు మోహన్, జోన్ చైర్మన్ డాక్టర్ బాడాన దేవభూషణ్‌రావు, సెక్రటరీ టెక్కం రాంగోపాల్, ట్రెజరర్ శిల్లా మణి, డాక్టర్ బొడ్డేపల్లి సురేష్, అంధవరపు ప్రసాద్, బరాటం లక్ష్మణరావు, ఊన్న కిరణ్, లావేటి లక్ష్మణరావు, జోగి భారతి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

కోటబొమ్మాళి ఆర్‌ఎస్‌కు చెందిన కొరలాపు సుబ్బమ్మ కుమార్తె పుష్పకు వివాహం కుదిరింది. వివాహ ఖర్చుల నిమిత్తం మల్లేవలసకు చెందిన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రూ.40 వేలు ఆర్థికసాయం శుక్రవారం అందజేశారు. సుబ్బమ్మ భర్త కొన్నేళ్ల క్రితం మృతి చెందారు. అద్దె గృహంలో నివాసం ఉంటుంది. సెంటు భూమి కూడా లేదు. ఈ విషయం తెలుసుకున్న అసోసియేషన్ తరపున కొంత సొమ్ము పోగిచేసి ఆదుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, మల్లేశ్వరరావు మాస్టర్, ఇప్పిలి అప్పన్న, జగదీష్, శంకర్, సతీష్, భానుసాయి పాల్గొన్నారు.